క్లుప్తంగా

గద్దర్‌ను మరువలేం..



గూడూరు: గద్దర్‌తో రామన్ననాయక్(ఫైల్)

గూడూరు: మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన ఎన్డీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ తెలంగాణ ఉద్యమంలో గద్దర్‌తో కల్సి తిరిగిన ఫొటోలను చూస్తూ కన్నీటి పర్యంతమయ్యాడు.

డప్పు కొడుతూ తిరిగాను..

గార్ల: తెలంగాణ మలిదశ ఉద్యమ సభల్లో ప్రజా గాయకుడు గద్దర్‌తో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో 2 సంవత్సరాలు డప్పు కొడుతూ తిరిగానని తెలంగాణ ఉద్యమ కారుడు గార్ల మండల వాసి వంగూరి శ్రీనివాస్ ఆదివారం తెలిపారు.

2007లో శాంతియాత్ర



కేసముద్రంలో శాంతియాత్ర చేస్తున్న గద్దర్ (ఫైల్)

కేసముద్రం: ప్రజాయుద్ధ నౌక గద్దర్ ఆకస్మిక మరణంతో ఒక్కసారిగా కేసముద్రం విషాదంలో మునిగింది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగంగా గద్దర్ 2007లో కేసముద్రంలో శాంతియాత్ర నిర్వహించారు.

దాశరథి విగ్రహావిష్కరణలో..



చిన్నగూడూరులో దాశరథి విగ్రహావిష్కరణలో చిన్నారితో గద్దర్ (ఫైల్)

చిన్నగూడూరు: చిన్నగూడూరు మండల కేంద్రంలో దాశరథి విగ్రహావిష్కరణకు 2008 నవంబర్ 30న గద్దర్ ముఖ్య అతిథిగా వచ్చారు. తన ఆటపాటలతో గ్రామస్తులకు చేరువై ప్రజలలో చైతన్యం నింపిన విప్లవ యోధుడు గద్దర్‌ని మండల ప్రజలు స్మరించుకున్నారు. గద్దర్ ఇక లేరనే మరణవార్త ఈ ప్రాంత వాసుల్లో విషాదాన్ని నింపింది.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని కంకరబోర్డు ప్రభుత్వ పాఠశాల 2000–01 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం గురువులు సైదులు, నారాయణ, వీరమల్లును సన్మానించారు. కార్యక్రమంలో పాషా, శిరాజ్, సుధాకర్, సంజీవ, రామకృష్ణ, గంగన్న, జ్యోతి, సరిత, అన్నపూర్ణ, జాన్సీ పాల్గొన్నారు.

హక్కుల కోసం ఉద్యమించాలి

గూడూరు: ఆదివాసులు ఐక్యతగా హక్కులు, చట్టాల అమలు కోసం ఉద్యమించాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడారు. ఈనెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ గూడాలు, గ్రామాలలో తుడుందెబ్బ జెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

పట్టుదలతో చదవాలి



గూడూరు: విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, పట్టుదలతో చదివి ప్రయోజకులు కావాలని జెడ్పీటీసీ గుగులోతు సుచిత్ర అన్నారు. మండలంలోని సీతానగరం ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆదివారం ఆమె సందర్శించారు. ఈసందర్భంగా ముందుగా పిల్లలతో సమస్యలు అడిగి తెల్సుకున్నారు. అనంతరం వంటకాలను పరిశీలించారు. అనంతరం సీతానగరంలోని ఓ వీధిలో జెడ్పీ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పూజారమేష్‌నాయక్, ఎంపీటీసీ రమ, నాయకులు "మేష్, మంగీలాల్‌నాయక్, ఉపసర్పంచ్ వెంకన్న, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ పనుల పరిశీలన

డోర్నకల్/దంతాలపల్లి: డోర్నకల్ మండలంలోని హూన్యాతండా, చిలుకోడు గ్రామాల్లో, దంతాలపల్లి మండలంలోని ఆగపేట, వాల్యాతండాలో ఆదివారం స్వచ్ఛ సర్వేక్షణ్ ద్వారా చేపట్టిన పనులను కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఇంకుడుగుంతలు, టాయిలెట్లను అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో కేంద్ర బృందం అధికారులు పరశురామ్, వెంకట్, ఎంపీడీఓలు అపర్ణ, విజయలక్ష్మి ఎంపీఓలు మున్వర్‌బేగ్, అప్సర్‌పాషా సర్పంచులు దేవీశంకర్‌నాయక్, వెంకట్‌బాబు, ఈజీఎస్ ఏపీఓ మధు పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్

జిల్లా వ్యాప్తంగా ఆదివారం తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ జాతిపిత జయశంకర్‌సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా స్వరాష్ట్ర సాధన కోసం నాలుగు తరాల నేతలతో కలిసి నడిచి స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పిన మహాజ్ఞాని జయశంకర్ అని కొనియాడారు. తన చివరి శ్వాస వరకు పోరాడిన జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా ఉంటారన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: నివాళులర్పిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్, తదితరులు



గార్ల: జయశంకర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న లక్ష్మణ్‌నాయక్, తదితరులు



మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న కళోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



గూడూరు: మట్టెవాడలో..



మహబూబాబాద్: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి



తొర్రూరు రూరల్: మాటేడులో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాస్



కేసముద్రంలో..



డోర్నకల్: మున్సిపల్ కార్యాలయంలో..



మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు



బయ్యారం: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

విజయవంతం చేయాలి

గార్ల: ఈనెల 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంను ఆదివాసీలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని అఖిల భారత ట్రైబల్ ఫోరం(ఏఐటీఎఫ్) జాతీయ నాయకులు జి.సక్రు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని చిన్నకిష్టాపురం గ్రామంలో నిర్వహించిన ఆదివాసీల సదస్సులో ఆయన మాట్లాడారు. తొలుత గ్రామంలో ఆదివాసీలతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా నాయకులు కోరం శేషయ్య, పూనెం నాగరత్నమ్మ, కోరం కౌసల్య, రాజమ్మ, కోటేష్, రవి, చంద్రకళ, సుజాత, శేఖర్, నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలి

తొర్రూరు: గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలని కౌన్సిలర్ ధరావత్ సునీత జైసింగ్ అన్నారు. తీజ్ పండుగను పురస్కరించుకుని నోధ హాస్పిటల్ ఎండీ డాక్టర్ ఇజ్జగాని రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో సమకూర్చిన చీరలను డివిజన్ కేంద్రంలోని దుబ్బతండాలో గిరిజన మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు పద్మారాథోడ్, యూత్ నాయకులు బానోతు ప్రవీణ్‌నాయక్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

గార్ల/డోర్నకల్: జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 32వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి, నాయకులు దాసు, రమేష్, కిషన్ నాయక్, దస్తగిరి, సుధాకర్, గణేష్, వీరన్న, సంధ్యారాణి, వీరన్న పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న భూపాల్ నాయక్

చిన్నగూడూరు: డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కిసాన్ పరివార్ వ్యవస్థాపకుడు నునావత్ భూపాల్ నాయక్ అన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శివాలయ ఆవరణలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 30ఏళ్ల నుంచి ఎలాంటి అభివృద్ధి లేక వెనుకబడిందన్నారు. అనంతరం గ్రంథాలయం మరమ్మతులకు సొంతంగా రూ.50వేలు, దేవాలయ అభివృద్ధి కోసం రూ.50వేలు ఆయా కమిటీలకు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కమలాకర్, ఎమ్మార్పీఎస్ నాయకుడు పీరయ్య, సీపీఐ నాయకుడు సుధాకర్ రెడ్డి, సీపీఎం నాయకుడు మోహన్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

గోబ్యాక్ భూపాల్‌నాయక్ అంటూ నినాదాలు

ఎలక్షన్లు రాగానే పొద్దెరగని బిక్షగాళ్లు తయారయ్యారని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు మరొక వర్గానికి చెందిన నాయకులు బోడ రమేష్, సిద్ధునాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు ననావత్ భూపాల్ నాయక్ వస్తున్న క్రమంలో దాశరథి విగ్రహానికి పూలమాలలు వేసే సమయంలో అడ్డుకున్నారు. అనంతరం గో బ్యాక్ భూపాల్ నాయక్ అంటూ నినాదాలు చేశారు.

కార్మికుల హక్కుల సాధనకు పోరాడుదాం



మాట్లాడుతున్న మేకల శ్రీనివాస్

నెహ్రూసెంటర్: కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పేలా కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని వీరభవన్‌లో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈనెల 9, 10వ తేదీలలో జరిగే మహపడావ్ కార్యక్రమంలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సమావేశం బి.అజయ్‌సారథిరెడ్డి, రేషపల్లి నవీన్, సారిక శ్రీను, చొప్పరి శేఖర్, మంద శంకర్ పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచే రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజమౌళి పాల్గొని మాట్లాడారు. సమావేశంలో శ్రీనివాస్, ఆజాద్ పాష, విక్రం, వెంకన్న, స్కైలాబ్ పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం



తొర్రూరు: కేక్ కట్ చేస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరబాబు



మహబూబాబాద్ రూరల్: వేడుకల్లో చిన్నారులు..



మహబూబాబాద్: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..



మహబూబాబాద్ అర్బన్: మొక్కకు ఫ్రెండ్‌షిప్ బాండ్ కడుతున్న విద్యార్థినులు

మహబూబాబాద్: నెహ్రూసెంటర్‌లో ఆదివారం క్లబ్ మానుకోట శాఖ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మానుకోట శాఖ అధ్యక్షుడు నాగేందర్, సురేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మొక్కలకు ఫ్రెండ్‌షిప్ బాండ్

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రానికి చెందిన వర్సటైల్ హై స్కూల్ విద్యార్థులు పాఠశాల ఆవరణంలో పూల మొక్కలకు ఫ్రెండ్‌షిప్ బాండ్ కట్టారు.

స్నేహం అపురూప అనుబంధం

తొర్రూరు: స్నేహం ఓ అపురూప అనుంధమని డీఎస్పీ జి. వెంకటేశ్వరబాబు అన్నారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్, సీఐ సత్యనారాయణ, నిర్వాహకులు పాల్గొన్నారు.

డోర్నకల్: డోర్నకల్‌తో పాటు పలు గ్రామాల్లో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

మహబూబాబాద్ రూరల్: సఖి మండలి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మహేశ్వరీ భవనంలో మహిళలు ఆదివారం ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

రామచంద్రయ్య జీవితం ఆదర్శనీయం

నెహ్రూసెంటర్: కమ్యూనిస్టుగా, ఉద్యమకారుడిగా తన చివరిశ్వాస వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా జీవించిన అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి దేశెట్టి రామచంద్రయ్య జీవితం ఆదర్శనీయమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. రామచంద్రయ్య సంతాపసభను జిల్లా కేంద్రంలోని గంగపుత్ర హాల్‌లో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి, మోకాళ్ల మురళీకృష్ణ, జడ సత్యనారాయణ, గుజ్జు దేవేందర్, బుర్కా వెంకటయ్య, ఊకే పద్మ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి యోగా ఎంపికలు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో భారత జాతీయ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8న ఉదయం 10గంటలకు జిల్లా స్థాయి యోగా ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షురాలు, వ్యాయామ ఉపాధ్యాయురాలు పుష్పలీల ఆదివారం తెలిపారు. సబ్ జూనియర్ 14 సంవత్సరాల బాల బాలికలకు, సీనియర్ విభాగాల్లో 18 సంవత్సరాల వారికి వేర్వేరుగా ఎంపికలు ఉంటాయని, ఆసక్తిగల విద్యార్థులు తమ ఆధార్ కార్డుతో ఎన్టీఆర్ స్టేడియానికి హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జునూరి నరేష్ 89197 03008 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

రూ.20వేల విరాళం అందజేత



మరిపెడ రూరల్: మండల కేంద్రంలోని నిర్మాణం చేపట్టిన శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవలయ నిర్మాణానికి ఎంపీపీ గుగులోతు అరుణ రూ.20వేలు విరాళాన్ని మండంలోని తండధర్మారంలో ఆయల కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వీరస్వామి, ఉపేందర్, సురేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకన్న, వీరన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతికి ఘన నివాళి



నెహ్రూసెంటర్: గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



గార్ల: మౌనం పాటిస్తున్న సీపీఎం నాయకులు



తొర్రూరులో..



డోర్నకల్: కార్యకర్తలతో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతికి ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వేలాది మంది కళాకారులను తయారు చేసిన గొప్ప విప్లవ ధ్రువతార అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో గద్దర్ పాత్ర కీలకమని పేర్కొన్నారు. విప్లవ గేయాలతో లక్షలాది మంది ప్రజలను ఆలోచింపచేసిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. తన ఆటపాటలతో విప్లవ ఉద్యమంలోకి ఆకర్షించి, భారత దేశం గర్వించదగిన గొప్ప కళాకారుడిని కోల్పోవడం బాధాకరమని సంతాపం తెలపారు.

– సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్త సమాచారం

మత్స్యకారులను ఆదుకోవాలి

నెహ్రూసెంటర్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల ఉధృతి పెరిగి చెరువులో నీరు అలుగు పోయడం వలన చేపలు వరదకు కొట్టుకుపోగా ఆర్థికంగా నష్టపోయిన మత్స్యకారులను ఆదుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రాన్ని ఆదివారం అందజేశామని తెలిపారు.

ప్రొఫెసర్ కన్నుమూత

పెద్దవంగర: మండల కేంద్రానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ వెనుకదాసుల వేణుమాధవ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో ఆదివారం కన్నుమూశారు. ఆయన భవన్స్ కళాశాలలో ఆర్థికశాస్త్రంలో సీనియర్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తూ ఆయన ఉత్తమ ఎన్‌సీసీ బెటాలియన్ తయారు చేసి పలుమార్లు అవార్డులు సైతం కైవసం చేసుకున్నారు. సెలవుల్లో సొంత గ్రామానికి వచ్చి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో విషాధచాయలు నెలకొన్నాయి.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

దంతాలపల్లి: మండలం దాట్ల గ్రామం నుంచి మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి వెళ్లేందుకు రూ.90లక్షల నిధులతో మంజూరైన బీటీ రోడ్డు పనులను సర్పంచ్ కొమ్మినేని రవీందర్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోర యాకన్న, సింగిల్‌విండో డైరెక్టర్ కాంతారావు, వార్డుసభ్యులు మల్లయ్య, వెంకటేశ్వర్లు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవీన్‌కు అభినందనల వెల్లువ

మరిపెడ రూరల్: రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో శనివారం మరిపెడ ఆడిటోరియం, బీచ్‌రాజ్‌పల్లి అవెన్యూ ప్లాంటేషన్‌పై ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఇందుకు సంబంధించిన చిత్రాలను ప్రదర్శించి, ప్రశంసించారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు కృషి చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌ను ఆదివారం పలువురు బీచ్‌రాజ్‌పల్లిలో కలిసి సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు అజ్మీర హరినాయక్, పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు దిగజర్ల శ్రీనివాస్, పానుగోతు వెంకన్న, మైనార్టీ సెల్ నాయకులు లతీఫ్, నర్సయ్య, మునేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



కురవి: మండలంలోని నేరడ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్యవైశ్యుడైన కొత్త వెంకన్న ఇల్లు కూలిపోయింది. ఈమేరకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వెంకన్నకు ఆదివారం రూ.1,01,116, బియ్యం, దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగాల విజయ్‌కుమార్, విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు జీవీఎల్, కార్యదర్శి వీరభద్రం, నాయకులు సురేష్, వెంకన్న పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం ఆవరణలో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట దేశవ్యాప్తంగా పిలుపులో భాగంగా ఆదివారం అమరవీరులకు నివాళులర్పించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాపర్తి యాదగిరి, సంఘం రాష్ట్ర ప్రతినిధి సింగు రమేష్, లీగల్ అడ్వైజర్ బి.రవీంద్ర గుప్తా, వారసులు పాల్గొన్నారు.

కల్తీ డీజిల్.. వాహనదారుల ఆగ్రహం

దంతాలపల్లి: మండల కేంద్రంలో గల ఇండియన్ పెట్రోల్ బంకులో వాహనదారులకు పోస్తున్న డీజిల్‌లో కల్తీ కలిసిందని వాహనదారులు ఆదివారం బంకు ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనదారుల వివరాల ప్రకారం.. మండలంలోని బొడ్లాడ గ్రామానికి చెందిన ఓ ట్రాక్టర్ యజమాని 20 లీటర్ల డీజిల్ తీసుకెళ్లాడు. తెల్లగా, నురగలు రావడంతో అనుమానం వచ్చి మరొక బంక్‌నుంచి డీజిల్ తీసుకువచ్చి పరీక్ష చేయగా కల్తీ విషయం బయట పడింది. విషయం బంక్ మేనేజర్‌కు బంకు సిబ్బంది తెలుపగా డబ్బులు తిరిగి చెల్లించండని వారికి ఫోన్‌ల్లో చెప్పాడు. బంక్‌పై చర్య తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

ఆత్మాభిమానంతో జీవించే విధానాలు కావాలి

కేసముద్రం: వ్యవసాయ కార్మికులు ఆత్మాభిమానంతో జీవించే విధానాలు కావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్‌రాములు డిమాండ్ చేశారు. ఆదివారం తాళ్లపూసపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి వర్క్‌షాప్ రాజన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆధారపడి బతకాలని పాలకులు కోరుకుంటున్నారని తెలిపారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అల్వాల వీరయ్య, కుర్ర మహేష్, వెంకటేశ్వర్లు, మండల నాగమ్మ, గోడిశల వెంకన్న, పెరుమాళ్ల తిలక్, చింతల భిక్షపతి, వాసం కృష్ణ, పాల్గొన్నారు.

మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి



కేసముద్రం: మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలని మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు కముటం శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి చందాగోపి, జిల్లా ప్రధాన సలహాదారుడు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని అమీనాపురం గ్రామంలో రావుల నర్సయ్య అధ్యక్షతన ఆ సంఘం సమావేశం జరిగింది. అనంతరం సంఘం కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సతీష్, గౌరవ అధ్యక్షుడిగా యార రమేష్, ఉపాధ్యక్షుడిగా రావుల నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా గొట్టెముక్కుల రాజు, కోశాధికారిగా ఆరుద్రపు కుమార్‌లను ఎన్నుకున్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా దేశెట్టి యాకన్న, ఉపాధ్యక్షుడిగా రావుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఆరుద్రపు శ్రీనివాస్, కోశాధికారిగా చుక్కా ప్రవీణ్‌లను ఎన్నుకున్నారు.